పత్రికాప్రకటన　　　　　　　　　　　　　　　　　　　　　　　　　　కాకినాడ, 11.7.2018

కాకినాడ నగరంలో 5 రూపాయలకే నాణ్యమైన, ఆరోగ్యకరమైన అల్పాహం, భోజనం అందించేందుకు ఏర్పాటుచేసిన అన్న క్యాంటీన్‌లు పేద వర్గాలకు ఎంతో ప్రయోజకరమని జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా తెలిపారు.

బుధవారం ఉదయం రాష్ట స్థాయిలో విజయవాడలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్న క్యాంటీన్‌లను ప్రారంభించిన అనంతరం, జిల్లా స్థాయిలో స్థానిక బాలాత్రిపుర సుందరి దేవాలయం సమీపంలో వివేకానంద పార్క్‌లో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్‌ను జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా, ఎమ్మెల్సీ చిక్కాల రామచంద్రరావు, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరావు, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి, నగర మేయర్ సుంకర పావని సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా మాట్లాడుతూ తక్కువ ధరలో నాణ్యమైన, రుచికరమైన ఆహారాన్ని ఆరోగ్యకరమైన వాతావరణంలో పేదలకు అందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అన్న కాంటీన్‌లను చేపట్టిందని, ఇందులో భాగంగాస్మార్ట్ సిటీ కాకినాడ నగరంలో తొలి విడతగా వివేకానంద పార్క్, డెయిరీ ఫారం సెంటర్లలో ఈ క్యాంటీన్లు ప్రారంభించామని, నగరంలోని పేద, అల్పాదాయ ప్రజలు వీటి సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పచ్చని పరిశుభ్రమైన వాతావరణంలో ఈ క్యాంటీన్లు నిర్వహిస్తున్నామని, వీటి సేవల నాణ్యతను ఐవిఆర్ఎస్ వ్యవస్థ ద్వారా ప్రజలను అడిగి తెలుసుకుని, మరింత మెరుగుదిద్దడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యేలు వనమాడి వెంకటేశ్వరరావు, పిల్లి అనంత లక్ష్మి మాట్లాడుతూ పేదల ఆకలి తీర్చే అక్షయ పాత్రలుగా అన్న క్యాంటీన్‌లను అభివర్ణించగా, అన్న క్యాంటీన్‌ల సేవలను నగరంలోని పేద వర్గాలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ చిక్కాల రామచంద్రరావు కోరారు. నగరంలో త్వరలోనే మరిన్ని ప్రాంతాలలో అన్న క్యాంటీన్‌ల ఏర్పాటు చేపడతామని నగర మేయర్ సుంకర పావని తెలిపారు. అనంతరం డెయిరీఫారం సెంటర్‌లో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్‌ను కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో నగర కమీషనర్ కె.శివపార్వతి, ఎస్ఈ విజయ్ కుమార్, డిప్యూటీ కమీషనర్ రమేష్‌కుమార్, నగర ప్రముఖులు పిల్లి సత్యన్నారాయణ మూర్తి, సుంకర తిరుమల కుమార్, నగర కార్పొరేటర్లు పాల్గొన్నారు.

(సమాచార శాఖచే జారీ)